

జనగామ ప్రెస్టన్ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

ప్రశాంతంగా ఇంటర్ సెకండియర్ పరీక్షలు

జనగామ చౌరస్తా, మార్చి 6 : ఇంటర్మీడియట్ సెకండియర్ థియరీ వార్షిక పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. గురువారం జిల్లాలోని 17 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్షకు జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 4,185 మందికిగాను 4,092 మంది హాజరయ్యారు. 93 మంది గైర్హాజర్ అయినట్లు ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ జిల్లా కన్వీనర్, డీఐఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు. మొత్తంగా 97.8 హాజరు శాతం నమోదైనట్లు ఆయన వెల్లడించారు.

16న స్టేషన్‌ఘన్‌పూర్‌లో సీఎం పర్యటన

అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ చౌరస్తా, మార్చి 6 : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఈ నెల 16న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి సీఎం పర్యటనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో సుమారు రూ.816 కోట్లతో వంద పడకల ఆసుపత్రి, యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బంజారా భవన్, సమీకృత రెవెన్యూ డివిజన్ కార్యాలయ సముదాయం, విద్యుత్ సబ్ స్టేషన్, ఏడు మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మంజూరైన రోడ్లు, చిల్పూరు, వేలేరు మండలాల్లో ఎంపీడీవో కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్న, ఏసీపీ భీమ్‌శర్మ, డీఆర్డీవో వసంత, డీఎంహెచ్‌వో మల్లికార్జున్‌రావు, డీపీవో స్వరూప, హౌసింగ్ పీడీ మాతృనాయక్ తదితరులు పాల్గొన్నారు.

జనగామలో అంబులెన్స్ వాహనాల తనిఖీ

అంబులెన్స్‌ను తనిఖీ చేస్తున్న సత్యనారాయణ

జనగామ చౌరస్తా, మార్చి 6 : జిల్లా కేంద్రంలో 108, 102, 1962 అంబులెన్స్‌లను గురువారం జీవీకే ఈఎంఆర్ఐ ఎస్సీఎం హెడ్ సత్యనారాయణ తనిఖీ చేశారు. 102 అంబులెన్స్‌లో ఆధునిక టెక్నాలజీతో పనిచేసే మెడికల్ ఎక్విప్‌మెంట్ పరికరాల పనితీరును పరిశీలించారు. సత్యనారాయణ మాట్లాడుతూ 108, 102, 1962 అంబులెన్స్‌ల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వేసవిలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ననీరుద్దీన్, జనగామ జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **VISLAVATH VIJENDAR S/o. Sakru Nayak,** R/o. H.No. 2-3/9, Kasimdevipet Village, Mulugu Mandal, Mulugu Dist. My Daughter name Changed from **VISLAVATH PRANVITHA** to **VISLAVATH PRAKRUTHI** for all purposes.

WANTED

jobs Apply Now!

★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

సంప్‌లో పడి ఒకరి మృతి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 6 : ప్రమాదవశాత్తు సంప్‌లో పడి ఒకరు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని అంజయ్యనగర్‌కు చెందిన మహంకాళి బాలచారి (48) గురువారం మద్యం సేవించాడు. ప్రమాదవశాత్తు నీటి సంప్‌లో పడి మృతి చెందాడు. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై హమీద్ తెలిపారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని జనగామ ఏరియా దవాఖానకు తరలించారు.

మృతి చెందిన దుడ్డె

హైనా దాడిలో దుడ్డె మృతి

జఫర్‌గఢ్, మార్చి 6 : హైనా దాడిలో దుడ్డె మృతి చెందిన ఘటన మండలంలోని ఉప్పుగల్లులో జరిగింది. బాధిత రైతు గాదెపాక రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పుగల్లు శివారులోని వ్యవసాయ కొట్టం వద్ద ఎప్పటిలాగే బుధవారం రాత్రి గేదెలను కట్టేసి ఇంటికెళ్లాడు. గురువారం ఉదయం పశువుల కొట్టం వద్దకు వెళ్లి చూడగా దుడ్డె మృతి చెందింది. హైనా దాడి లో దుడ్డె మృతి చెందిందని రమేశ్ విలపిస్తూ తెలిపారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

Office of the Executive Engineer, TGMSIDC Division, Warangal
H.No. 2-11-324/1. Beside Govt. CD&TB Hospital, Hanamkonda 506 009.
Phone No. 0870-2455769, Email Id: eetsmsidcwgl@gmail.com

Tender Notice No. 7/EE/TGMSIDC/WGL/2024-25/, Dated: 06-03-2025

Tender invited through e-procurement platform for the following works **"1)** Providing of Street Lights with Poles and Armoured Cable at Area Hospital Bhupalpally in Jayashankar Bhupalpally **2)** Repairs and Renovation to PHC Kaleshwaram at at Kaleshwaram in Jayshankar Bhupalapally District (Reserved for SC Category) **3)** Purchase and Install (04) body freezer boxes to Government General Hospital Bhupalpally. Two (02) for CHC Mahadevupr and Two (02) for Government Medical College, Jayashankar Bhupalpally **4)** Providing 03 No's new Refrigeration Units in place of irrepairable Air Conditioners for the old Central Medicine Stores at Hanamkonda District. The other details can be seen at website https://tender.telangana.gov.in.

Sd/- **EXECUTIVE ENGINEER, TGMSIDC DIVISION, Warangal.**

ఎల్ ఆర్ఎస్ ఉన్న స్థలాలకే ప్రభుత్వ అనుమతులు

- ఈనెల 31లోగా రుసుము చెల్లిస్తే 25 శాతం రాయితీతో తగ్గింపు
- అవగాహన సదస్సులో కలెక్టర్

సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

జనగామ, మార్చి 6 (నమస్తే తెలంగాణ) : ఎల్ ఆర్ఎస్ ఉన్న స్థలాలకే ప్రభుత్వ అనుమతులు లభిస్తాయని, ఈనెల 31లోగా దీనికి సంబంధించి రుసుము చెల్లిస్తే 25 శాతం తగ్గిస్తామని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి మున్సిపల్ ప్రత్యేక అధికారి, ఆదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూవిక్రయదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఎల్ఆర్ఎస్ కోసం 62 వేల దరఖాస్తులు వచ్చాయని, ఇందులో మున్సిపాలిటీ పరిధిలో 16 వేల దరఖాస్తులు రాగా, వీటిలో మూడు వేల దరఖాస్తులను పరిష్కరించామన్నారు. అనధికార వెంచర్లలో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయినవారు మిగతా ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవడంతోపాటు ఎల్ఆర్ఎస్‌కు రుసుము చెల్లిస్తే 25 శాతం రాయితీ సదుపాయం వర్తిస్తుందన్నారు. సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మార్చి 31లోగా ఈ సేవలను పొందవచ్చని సూచించారు. మున్సిపాలిటీ, కలెక్టరేట్ కార్యాలయాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశామని, సందేహాల నివృత్తికి జిల్లా కలెక్టరేట్ సహాయ కేంద్రం నంబర్ 99481 87334, జనగామ పురపాలక సహాయ కేంద్రం నంబర్ 897 8207205లో సంప్రదించాలని కోరారు. ఎస్ఎంఎస్‌లు రాకున్నా హెల్ప్‌డెస్క్‌ల ద్వారా సమాచారం పొందవచ్చని, ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తుదారులు చెల్లించిన సొమ్ములో తిరస్కరణ పొందిన వాటికి 10 శాతం మినహాయించి మిగతా నగదు తిరిగి చెల్లిస్తామన్నారు. లేఅవుట్ లేని స్థలాలు కొనుగోలు చేసి సమస్యలు కొనితెచ్చుకోవద్దని, స్థలాల పట్ల ప్రజలకు భద్రత ఇస్తూ న్యాయం చేకూర్చాలని కలెక్టర్ సంబంధిత అధికారులను కోరారు. ఎల్ఆర్ఎస్ చేసుకునేవారికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కూడా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. రియల్టర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. సమావేశంలో జనగామ ఆర్డీవో గోపీరామ్, డీటీసీపీవో వీరస్వామి, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపల్ కమిషనర్లు వెంకటేశ్వర్లు, రవీందర్, సబ్ రిజిస్ట్రార్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో సీనియర్లను విస్మరిస్తున్న ఎమ్మెల్యే కడియం

శ్రీహరి వైఖరిపై స్టేషన్‌ఘన్‌పూర్‌లో పలువురి నిరసన



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 6 : కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని రెండు దశాబ్దాలుగా జెండా మోస్తున్న సీనియర్ నాయకులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్మరిస్తున్నారని, ఇటీవల కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి పదవులు ఇస్తున్నారని పలువురు ఆరోపించారు. ఎమ్మెల్యే కడియం వైఖరిని నిరసిస్తూ గురువారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న తమను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల తిరుమలనాథ దేవస్థానం కమిటీ చైర్మన్ రేండ్ల సమ్మయ్యను పదవి నుంచి తొలగించారని తెలిపారు. గతంలో ఇందిరమ్మ కమిటీలు, చిల్పూరు గుట్ట దేవస్థాన కమిటీ, మార్కెట్ కమిటీలతో పాటు మరికొన్ని కమిటీల్లో కాంగ్రెస్‌ను నమ్ముకుని ఉన్న కార్యకర్తలను తొలగించి పార్టీ మారి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని వారు అన్నారు. టీ-పీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర గతంలో నియమించిన కమిటీలను రద్దు చేసి, పార్టీ మారి వచ్చిన వ్యక్తులకు ఎమ్మెల్యే శ్రీహరి పదవులు ఇస్తున్నారని విమర్శించారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలకు ఎమ్మెల్యే కడియం బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సింగపురం దయాకర్, రాంచందర్, సింగపురం నాగయ్య, చాగంటి మణి, వడ్లూరి మౌనిక, ఎన్ పద్మ పాల్గొన్నారు.

పేదింటి పెళ్లికి పుస్తెమట్టెలు అందజేత

బచ్చన్నపేట, మార్చి 6 : మండలంలోని పడమటికేశ్వాపూర్‌కు చెందిన పారిశుధ్య కార్మికుడు గండు కనకయ్య, వినోద దంపతుల కుమార్తె వివాహం గురువారం జరిగింది. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు, లయన్స్‌క్లబ్ మండల బాధ్యుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి రూ.20 వేల విలువైన పుస్తెమట్టెలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా తాము సంపాదించిన దాంట్లో కొంతైనా పేదలకు సాయం అందిస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు. సమాజంలోని నిరుపేదలు, అభాగ్యులను ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో తాను కొంతకాలంగా గ్రామంలో నిరుపేదల కోసం ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చల్లా తిరుపతిరెడ్డి, రాజపేట గోపాల్, వేముల మహదేవ్, తాడెం నరేందర్, గిద్దెల భాస్కర్, రాజు, వెంకటేశ్ పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

బచ్చన్నపేట, మార్చి 6: మండలంలోని దబ్బగుంటపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి బోధించారు. డీఈవోగా వివేక్, ప్రధానోపాధ్యాయుడిగా విష్ణు, ఎంఈవోగా లిఖిత, ఉపాధ్యాయులుగా అక్షయ, కృతిమ, నిత్యభవ్య, కుమారస్వామి, ఐశ్వర్య బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు బాలకిషన్, ఉపాధ్యాయులు అమీర్, గొట్టె కనుకయ్య, శ్రీదివ్య, దీక్షిత, మమత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్ : డీసీపీ

ఇఫ్తార్ విందులో డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏఎస్పీ పండేరి చేతన్ నితిన్, ముస్లింలు

జనగామ చౌరస్తా, మార్చి 6 : రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిర్నిగడ్డ ఏక్ మినార్ మక్కా మసీద్‌లో రంజాన్ నెలను పురస్కరించుకొని ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజమహేంద్ర నాయక్ ప్రపంచ మానవాళికి శాంతిని చేకూర్చేలా మహ్మద్ ప్రవక్త బోధించినట్లు తెలిపారు. ముస్లింలు భక్తిశ్రద్ధలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేస్తూ అల్లాకు ప్రీతి పాత్రులుగా ఉంటారని తెలిపారు. భారత దేశంలో హిందూ, ముస్లింలు గంగా జమున తహజీబ్‌గా ఒకరికొకరు కలిసిపోయి మతసామరస్యాన్ని కలిగి ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ పండేరి చేతన్ నితిన్, జనగామ అర్బన్ సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సై రాజేశ్ కుమార్, ఏక్ మినార్ మక్కా మసీద్ ప్రెసిడెంట్ జమాల్ షరీఫ్, అంకుశావలి, తహసీన్, ఖలీల్, అహ్మద్ షరీఫ్, ఖలీముద్దీన్, ముజ్జు, ఆసీఫ్, అజీమ్, అలీమ్, గాలిబ్ మొహియుద్దీన్, సలీముద్దీన్, ఖాజా ముజ్జాహిదుద్దీన్, ఇర్షాద్, అబ్దుల్ మన్నాన్, సల్మాన్, ముఫ్తీ మౌలానా అన్సర్, ఆసిఫ్, గౌసి, ఇక్బాల్, ఇనాయత్ పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్‌లో పరీక్ష ప్యాడ్స్ ఇస్తున్న ఫౌండేషన్ బాధ్యులు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 6 : డివిజన్ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులకు ఏ7 ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్స్‌ను గురువారం పంపిణీ చేశారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన బరిగల అరవింద్ ఏ7 ఫౌండేషన్‌ను ప్రారంభించిన సందర్భంగా విద్యార్థులకు తమవంతు చేయూతనందించారు. అరవింద్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదవడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాదారపు విజయ్‌కుమార్, ఫౌండేషన్ సభ్యులు యాకర అరవింద్, వంశీ, అరుణ్, మని, కన్నయ్య,ప్రణయ్, దేవిడ్‌రాజ్, ఉపాధ్యాయులు పాల్గన్నారు.

జనగామలో పెన్నుల పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

జనగామ చౌరస్తా : జనగామ పట్టణంలోని ధర్మకంచ ఏరియాలో గురువారం 60 మంది విద్యార్థులకు వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో పెన్నులు, పెన్సిల్స్, పరీక్ష ప్యాడ్లతో కిట్లను పంపిణీ చేశారు. సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల శేఖర్ మాట్లాడుతూ పిల్లలకు పెద్దల పట్ల గౌరవ మర్యాదలు నేర్పించాలని తెలిపారు. చిన్నప్పటి నుంచే చిన్నారులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మోహన కృష్ణ భార్గవ, భానుచందర్, నరేందర్, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

దేవాదుల జలాలతో చెరువులు, కుంటలను నింపాలి

బచ్చన్నపేట, మార్చి 6 : యాసంగి పంటలకు నీరందించేందుకు మండలంలోని అన్ని గ్రామాల చెరువులు, కుంటలను దేవాదుల జలాలతో నింపాలని సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్న జనగామ డివిజన్‌లో గోదావరి జలాల ఆధారంగా నిర్మించిన దేవాదుల రిజర్వాయర్ల నుంచి కాలువలకు నీరు విడుదల చేయాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో నాటి సీఎం కేసీఆర్ గోదావరి జలాలతో చెరువులు నింపడంతో వేసవిలోనూ గ్రామాల్లో పంటలు బాగా పండాయని గుర్తు చేశారు. ఎండల్లోనూ చెరువులు, వాగులు నీటితో పొంగి పొర్లేవని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని, గోదావరి నదిలో జలాలున్నా చెరువులకు తరలించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని సతీశ్‌రెడ్డి విమర్శించారు. దీంతో మండలంలోని అనేక గ్రామాల్లో పరితోపాటు మక్కజొన్న ఇతర పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. రైతుల సమస్యలను పరిశీలించి ఎండుతున్న పంటలను కాపాడేందుకు ఇప్పటికైనా గోదావరి జలాలను చెరువులు, కుంటలకు తరలించాలని గంగం సతీశ్ రెడ్డి కోరారు. లేకుంటే రైతులను సమీకరించి ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

పేరిణి శిక్షణ కోసం ఆర్థిక సాయం

పోచమ్మమైదాన్, మార్చి 6: వరంగల్ దేశాయిపేటరోడ్డులోని నటరాజ కళా కృష్ణ నృత్య జ్యోతి అకాడమీ నిర్వాహకుడు, ప్రముఖ పేరిణి నృత్య ఆచార్యులు గజ్జల రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో పేరిణి అధ్యాపక శిక్షణ కోసం వెళ్తున్న టీచర్లకు రూ. 1.50 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. నాగార్జున స్కూల్ అధినేత ఆడెపు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా గురువారం 9 మంది పేరిణి కళాకారులకు పంపిణీ చేశారు. అలాగే, మొదటిసారిగా నిర్వహించనున్న పేరిణి నృత్య విశారద పరీక్షకు (2024-25) సంబంధించిన నోటిఫికేషన్ వివరాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అకాడమీ గౌరవ అధ్యక్షుడు సీహెచ్.నరసింహారావు, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి నర్సింగరావు, విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల అధ్యాపకురాలు చాతరాజు నవ్యజ, శిక్షణ పొందుతున్న టీచర్లు పల్నాటి శ్రీజ, బండారి వైష్ణవి, బండారి తేజస్విని, మర్కాల లోహిత్, తోడసం గురుదేవ్, టీ సంతోష్ పాల్గొన్నారు.

శిక్షణ టీచర్లకు చెక్కు అందజేస్తున్న వెంకటేశ్వర్లు

పెట్రోలింగ్‌తో నేరాలను నియంత్రించాలి : సీపీ

సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా

సుబేదారి, మార్చి 6: రాత్రి వేళల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా నేరాలను నియంత్రించొచ్చని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. హనుమకొండలోని కమిషనరేట్ కార్యాలయంలో గురువారం ఆయన పెట్రోకార్, ఇంటర్ సెప్టార్ కార్, హైవేలపై పెట్రోలింగ్ విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బందితో సమీక్షించారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, విజబుల్ పోలీసింగ్‌లో భాగంగా నిరంతరం పెట్రోలింగ్ చేయాలన్నారు. రద్దీ ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఉంచాలన్నారు. సమావేశంలో అదనపు డీసీపీ రవి, పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్‌స్పెక్టర్ విశ్వేశ్వర్, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

'11న యువ ఉత్సవంలో పాల్గొనాలి'

కరీమాబాద్, మార్చి 6: నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 11న బొల్లికుంటలోని వాగ్దేవి కళాశాలలో నిర్వహించనున్న జిల్లాస్థాయి యువ ఉత్సవంలో యువత పాల్గొనాలని నెహ్రూ యువకేంద్రం వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేశ్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని యువతీ యువకులకు యంగ్ రైటర్స్, యంగ్ ఆర్టిస్ట్, ఫొటోగ్రఫీ, ఉపన్యాసం, సాంస్కృతిక జానపద నృత్యం (గ్రూప్) సైన్స్ ఎగ్జిబిషన్ (గ్రూప్, వ్యక్తిగతం)లో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. 'పంచ ప్రాన్' అంశంపై పాల్గొనే వారు 7675 824 707 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఆలయంలో నాలుగోసారి చోరీ

కరీమాబాద్, మార్చి 6: వరంగల్ పెరుకవాడలోని చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో నాలుగోసారి దొంగతనం జరిగింది. బుధవారం రాత్రి ఆలయాన్ని మూసివేసిన అర్చకులు ఇంటికి వెళ్లిపోయారు. గురువారం ఉదయం తిరిగి వచ్చి చూడగా, హుండీ పగులగొట్టి కనిపించింది. దీనిపై అర్చకులు పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

మాజీ మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

దేవరుప్పుల, మార్చి 6: మండలంలోని చౌడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వాసర్ల సాగర్, కంచర్ల సంపత్ గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని కోలుకొండలో జరిగిన కార్యక్రమంలో వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు నచ్చక తాము బీఆర్ఎస్ చేరుతున్నట్లు వాసర్ల సాగర్, సంపత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, తీగల దయాకర్, చింత రవి, చౌడూరు నాయకులు కొల్లూరు సోమయ్య, ఇనుముల రంగయ్య,మేకల సంపత్, రవి, మేకల యాదగిరి పాల్గొన్నారు.

వధూవరులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆశీర్వాదం

దేవరుప్పుల మండలం సీతారాంపురానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గుడుగుంట్ల భాస్కర్-రేణుక కవల కుమారులు శ్రీకాంత్-సుకన్య, శ్రీనివాస్-మానస వివాహం మాంగళ్య ఫంక్షన్‌హాల్లో గురువారం జరిగింది. వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై రెండు జంటలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీగల దయాకర్, పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, బస్వ వెంకన్న,చింత రవి, పైండ్ల రవి ఉన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మండలంలోని మల్లంపల్లి మాజీ సర్పంచ్ సంపత్ ధనలక్ష్మి-శ్రీపాల్‌రెడ్డి దంపతుల కుమారుడు భానుప్రకాశ్‌రెడ్డి-సంధ్య వివాహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బమ్మెరకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బత్తిని దేవయ్య కుమార్తె నవ్య-రాజును ఆశీర్వదించారు. దర్దేపల్లికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు చెన్నబోయిన అనిల్-విజయ వివాహ వేడుకలకు, మల్లంపల్లికి చెందిన సానిక చంద్రయ్య మనుమరాలు వివాహ వేడుకలకు హాజరై ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పోశాల వెంకన్న, పుర్మ రఘుపాల్‌రెడ్డి, గర్వందుల మల్లేశ్, దారశారద శంకరయ్య, రంగినేని సత్యనారాయణరావు, కడుదుల కర్ణాకర్ రెడ్డి, బానోత్ మహేందర్ పాల్గొన్నారు.

బాధిత గీత కార్మికుడికి ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందిస్తున్న యువకులు

దేవరుప్